నమస్తే తెలంగాణ
జోగులాంబ గద్వాల వనపర్తి
5 | మహబూబ్‌నగర్, శనివారం 4 మే 2024 | JOGULAMBA GADWAL WANAPARTHY

రాష్ట్రంలో తుగ్లక్ పాలన

- జిల్లాను రద్దు చేస్తే ఉద్యమానికి సిద్ధం
- సీఎం మరోసారి ఆలోచించుకోవాలి
- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల, మే 3 : తెలంగాణలో తుగ్లక్ పాలన నడుస్తున్నదని, సీఎం రేవంత్‌రెడ్డికి పాలన చేత గాక.. హామీలను అమలు చేయలేక తుగ్లక్‌లా ఆలోచిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలను రద్దు చేయాలనే ఆలోచనలో సీఎం ఉన్నాడని.. అలాంటి ఆలోచనలను ఉపసంహరించుకోవాలని సూచించారు. కాదని జిల్లాల రద్దుకు పూనుకుంటే ప్రజాగ్రహంతోపాటు అమ్మవారి ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. నడిగడ్డ జిల్లాను కాపాడుకోవడానికి ఇద్దరు ఎమ్మెల్యేలు ప్రజలతో కలిసి మరో ఉద్యమానికి సిద్ధమవుతామన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకోవాలనే సదుద్దేశంతో కేసీఆర్ జిల్లాలను ఏర్పాటు చేసి కలెక్టరేట్ల నిర్మాణం చేపట్టారన్నారు. పాలన సవ్యంగా సాగుతున్న సమయంలో సీఎం తుగ్లక్‌లా ఆలోచిస్తూ జిల్లాల పునర్విభజన చేస్తామంటున్నాడని.. దీనిని ఉపసంహరించుకోవాలని సూచించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా పిచ్చి ఆలోచనలు చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ధికారంలోకి వచ్చాక ప్రజలు కరువుతో అల్లాడుతుంటే పట్టించుకోకుండా పాలనను గాలికొదిలేశారని దుయ్యబట్టారు. సాగు, తాగునీటిపై సమీక్ష చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాడన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాను రద్దు చేస్తే సీఎం మరో తెలంగాణ ఉద్యమాన్ని చూడాల్సి వస్తుందని హెచ్చరించారు. జిల్లాల రద్దుపై ఆయన మరోసారి ఆలోచించుకోవాలన్నారు. కేసీఆర్ ఆనవాలు చెరిపేసేందుకు రేవంత్‌రెడ్డి చేస్తున్న ఈ తుగ్లక్ ప్రయత్నాన్ని తెలంగాణ ప్రజలు అడ్డుకోవాలన్నారు. ఈ ప్రభావం నిరుద్యోగ యువత, ఉద్యోగులు, జోనల్ వ్యవస్థపై పడే అవకాశం ఉందన్నారు. ఈ విషయాన్ని గ్రహించి అన్ని వర్గాల ప్రజలు మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బాబర్, కౌన్సిలర్లు నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, దౌలు, మురళి, నాయకులు గోవిందు, సాయిశ్యాం రెడ్డి, కురుమన్న, మహబూబ్, నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నీచ పద్ధతిని మానుకోవాలి

- గువ్వల, ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్‌పీ
- బల్మూర్‌లో బీఆర్ఎస్ ప్రచారాన్ని అడ్డగించేందుకు కాంగ్రెస్ యత్నం

బల్మూరు/లింగాల, మే 3 : కాంగ్రెస్ పార్టీ నీచ పద్ధతిని మానుకోవాలని బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ప్రవీణ్‌కుమార్, పార్టీ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు అన్నారు. శుక్రవారం రాత్రి లింగాలలో ప్రచారం ముగించుకొని బల్మూరుకు రోడ్‌షో చేరగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వచ్చి అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఇరుపార్టీల కార్యకర్తలకు తోపులాట జరుగగా సీఐ రవీందర్, ఎస్సై బాలరాజు కలుగజేసుకొని గొడవను సద్దుమణిగించారు. అనంతరం వారు మాట్లాడు తూ కాంగ్రెస్ నాయకులు ప్రచారాన్ని అడ్డుకోవడం, గొడవలు పెట్టుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రజలు ఎవరికి ఓటేస్తే వారు ప్రజాప్రతినిధులు అవుతారన్న విషయాన్ని గ్రహించాలన్నారు. అధికారంలో ఉన్నామనే అహంకారంతో ప్రతిపక్ష పార్టీ ల సభలు, ప్రచారాన్ని అడ్డుకోవడం దేశంలో ఒక్క కాంగ్రెస్ పార్టీకే చెల్లిందన్నారు. ఉమమహేశ్వర ప్రాజెక్ట్ విషయంలో రైతులకు నష్టం కలిగితే పార్టీలకతీతంగా సమావేశమై ప్రభుత్వంతో మాట్లాడి న్యాయం చేశామన్నారు. కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

ప్రజల పక్షాన పోరాటం చేస్తాం

- మత విద్వేషాలను సృష్టిస్తున్న బీజేపీ
- కమలం పార్టీ పాలిత ప్రాంతాల్లో మహిళలకు రక్షణ లేదు
- భూమి ఉన్న ప్రతి రైతుకూ రైతుబంధు ఇవ్వాలి
- అన్నదాతలకు మద్దతుగా పోస్టుకార్డు ఉద్యమం
- బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

నాగర్‌కర్నూల్, మే 3: రాష్ట్రంలోని 33 జిల్లాలను 17 జిల్లాలకు కుదిస్తే రాష్ట్రం అగ్గిగుండమవుతుందని బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హెచ్చరించారు. నాగర్‌కర్నూల్‌లోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిపాలనా సౌలభ్యం కోసం పదింటిని.. 33 జిల్లాలుగా పునర్విభజన చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం వీటిని 17 జిల్లాలకు కుదించే ప్రయత్నం చేస్తున్నదన్నారు. జిల్లాల సంఖ్యను కుదిస్తే సవ్యంగా సాగుతున్న పాలన ఆగిపోగా కొత్త సమస్యలు తలెత్తుతాయన్నారు. నాలుగు జిల్లాలుగా ఉన్న ఉమ్మడి పాలమూరును రెండింటికే పరిమితం చేసే అవకాశం ఉన్నదన్నారు. ఇదే జరిగితే జోగులాంబ గద్వాలను మహబూబ్‌నగర్ జిల్లాలో.. వనపర్తిని నాగర్‌కర్నూల్ జిల్లాలో కలుపుతారన్నారు. జిల్లాల మార్పునకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామన్నారు. ప్రాంతీయేతరుడైన కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి రెండుసార్లు ఎంపీగా గెలిచి ఈప్రాంతానికి ఏమీ చేయలేదన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తన సోదరుడిని గెలిపించుకోవాలనే లక్ష్యంతో ఎన్నికల్లో డబ్బులు విచ్చలవిడిగా పంచే అవకాశం ఉన్నదని అనుమానం వ్యక్తం చేశారు. మల్లు రవిని గెలిపిస్తే ఢిల్లీకి మేలు జరుగుతుంది తప్పా.. ఈ ప్రాంతానికి లాభం లేదన్నారు. ఈ ప్రాంతంలోనే పుట్టి పెరిగిన తాను, గురుకులాల కార్యదర్శిగా నిరంతరం కృషి చేసి వేలాది మందిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దానన్నారు. బీజేపీ మతాల మధ్య చిచ్చు పెడుతున్నదని, ఇంటింటికీ అయోధ్య అక్షింతలు పంపుతూ హిందూ ధర్మాన్ని తామే రక్షిస్తున్నట్లు ప్రకటనలు చేస్తున్నారన్నారు. కేంద్రంలో 400 ఎంపీ స్థానాలతో బీజేపీ అధికారంలో వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేసి రిజర్వేషన్లను తొలగిస్తుందన్నారు. ఎంతో మంది అమ్మాయిలపై లైంగిక దాడి చేసిన కర్ణాటక సిట్టింగ్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు ఎన్నికల్లో మద్దతిచ్చి స్వయంగా మోదీనే ప్రచారం చేయడం దురదృష్టకరమన్నారు. రేవణ్ణ దేశం విడిచి పోవడానికి పరోక్షంగా కేంద్ర హోంమంత్రే కారణమని ఆరోపించారు. ఈ విషయాన్ని కేంద్ర నిఘా, దర్యాప్తు సంస్థలు పసిగట్టకపోవడం విచారకరమన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే మహిళలకు కరువైందని.. మణిపూర్‌లో ఆదివాసీ మహిళలను నగ్నంగా ఊరేగించారని గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. డిసెంబర్ 9న రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ఇప్పటికీ నెరవేర్చలేదన్నారు. రైతుబంధు రూ.12 వేల హామీ అటకెక్కిందని, వరికి రూ.500 బోనస్ ఊసే లేదన్నారు. భూమి ఉన్న ప్రతి రైతుకూ రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుల తరపున పోస్టుకార్డు ఉద్యమం చేస్తున్నామని చెప్పారు. అదే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం 46ను సవరించాలన్నారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలోనే 53 శాతం పోస్టులు కేటాయించడం దారుణమని, అన్ని జిల్లాలకు రిజర్వేషన్ల ప్రకారం సమాన న్యాయం జరిగేలా సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెగా డీఎస్సీ వేస్తామని చెప్పి.. గత ప్రభుత్వం వేసిన డీఎస్సీకి అదనంగా పోస్టులు కలిపి నోటిఫికేషన్ ఇచ్చారని విమర్శించారు. ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. టెట్, డీఎస్సీకి ఫీజు లు లేకుండా దరఖాస్తులు తీసుకుంటామన్న హామీ నెరవేరలేదన్నారు. తక్షణమే జీవో 46ను సవరించి పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.

పోలింగ్ కేంద్రాలకు వెళ్లలేని వయోవృద్ధులు, దివ్యాంగుల కోసం ఈసీ హోంఓటింగ్ అవకాశాన్ని కల్పించింది. శుక్రవారం పలువురు ఇంటివద్ద నుంచి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

- మూడు జిల్లాలను రద్దు చేసే యోచనలో కాంగ్రెస్ సర్కారు
- ఎంపీ ఎన్నికల తర్వాత నిర్ణయం
- ఉమ్మడి జిల్లా ప్రజల్లో ఆందోళన
- అనాలోచిత నిర్ణయమంటున్న బీఆర్ఎస్ మాజీ మంత్రులు, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు
- ప్రజల అభీష్టం, పరిపాలనా సౌలభ్యం కోసమే నాడు కేసీఆర్ ప్రభుత్వం కొత్త జిల్లాల ఏర్పాటు



ఇక రెండు జిల్లాలే..?

మహబూబ్‌నగర్, మే 3 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను కుదించే ప్రతిపాదన తెరపైకి వస్తోన్నది. కేవలం పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని రెండు జిల్లాలను ఉంచాలన్న కాంగ్రెస్ సర్కారు సంకేతాలు వినిపిస్తున్నాయి. బీఆర్ఎస్ పాలనలో మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల, నారాయణపేట జిల్లాలుగా ఏర్పడ్డాయి. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రతి జిల్లా కేంద్రంలో సమీకృత కలెక్టరేట్, ఎస్పీ, మెడికల్, నర్సింగ్ కళాశాలలతోపాటు ఎన్నో కార్యాలయాలు వెలిశాయి. కాగా నాటి సంక్షేమ పథకాలు, ఇతర విధానపరమైన నిర్ణయాలను పక్కకు పెట్టాలని రేవంత్ ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. వలసలకు, కరువుకు నిలయమైన ఉమ్మడి జిల్లా ఇప్పుడిప్పుడే బాగుపడుతూ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలతోపాటు అభివృద్ధిలో పోటీ పడుతున్నది. ఈ తరుణంలో మళ్లా కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాలను కుదించాలనే నిర్ణయం షరాఘాతంలా మారింది. సీఎం సొంత జిల్లా అని కూడా చూడకుండా రాజకీయ ప్రయోజనాల కోసం జిల్లాలను తగ్గించాలని చూస్తుండడాన్ని ఇక్కడి ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కొత్త జిల్లాల ఏర్పాటుతోనే ఉమ్మడి జిల్లా శరవేగంగా అభివృద్ధి చెందింది. పరిపాలన సౌలభ్యంతో ప్రజలకు ఎంతో మేలు చేకూరింది. ఫలితంగా మారుమూల ప్రాంతాలు ఎంతో ప్రగతి సాధించాయి. ఈ నేపథ్యంలో తిరిగి ఐదు జిల్లాలను రెండుగా ఉంచాలని భావిస్తుండడంతో ఇక తిరోగమనమేనని మేధావులు సైతం హెచ్చరిస్తున్నారు. కర్ణాటక సరిహద్దుల్లో ఉన్న నారాయణపేట జిల్లా కావడంతో అభివృద్ధిలో మిగతా జిల్లాలతో పరుగులు పెడుతున్నది. ఇక వనపర్తి జిల్లా కూడా చిన్నదే అయినా వ్యవసాయ, సాగునీటి రంగాల్లో మిగతా వాటిని వెనక్కు నెట్టింది. పాలమూరు జిల్లా కేంద్రం పారిశ్రామిక రంగంలో ముందంజలో నిలిచింది. ఐటీ టవర్ నిర్మాణం, మెడికల్ కళాశాల, కొత్త కలెక్టరేట్, వెయ్యి పడకల దవాఖాన, బైపాస్ రోడ్డుతో రూపురేఖలు మారిపోయాయి. హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, మల్కాజ్‌గిరి జిల్లాలతో ప్రగతిలో పోటీ పడుతున్నది. ఈ తరుణంలో కొత్త జిల్లాలను తొలగిస్తే కేవలం మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ మాత్రమే ఉండే అవకాశం ఉన్నది. ఈ ప్రతిపాదన సర్కారు చేస్తుండడంతో ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. ఇది అనాలోచిత నిర్ణయమని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి, నారాయణపేట జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ జిల్లాల కుదింపును తప్పుబడుతున్నారు. ఇలాంటి నిర్ణయం తీసుకుంటే భంగపాటు తప్పదని హెచ్చరిస్తున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

- అలా చేస్తే కాంగ్రెస్ భస్మమే..
- కాంగ్రెస్‌కు ఓటేస్తే రద్దుకు అంగీకరించినట్లే..
- మంత్రి జూపల్లి, చిన్నారెడ్డి స్పందించాలి..
- విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

జిల్లాల రద్దు.. దుర్మార్గపు చర్య

వనపర్తి, మే 3(నమస్తే తెలంగాణ): కొత్త జిల్లాలను రద్దు చేసేందుకు ప్రభుత్వం కమిటీని వేస్తున్నట్లు ప్రచా రం వస్తున్నదని.. ఇది అత్యంత దుర్మార్గమైన పని అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. కొత్త జిల్లాల వ్యవస్థను నాశనం చేయాలని చూడటం ఘోరమైన అంశమన్నారు. జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో శుక్రవారం విలేకరులతో సమావేశమై మాట్లాడారు. ప్రజల అభీష్టం మేరకే నాటి సీఎం కేసీఆర్ కొత్త జిల్లాలను ఏర్పాటు చేశారని.. వీటి వల్ల చాలా ప్రాం తాలు అభివృద్ధి చెందాయన్నారు. కార్మిక, కర్షక, వ్యా పార రంగాల్లోని పలు విభాగాల వారీగా చూస్తే.. కొత్త జిల్లాల వ్యవస్థ బలంగా పునాది వేసిందన్నారు. జిల్లా కేంద్రాల్లో కలెక్టరేట్ మాత్రమే కాకుండా అనుబంధంగా మెడికల్, ఇంజినీరింగ్, నర్సింగ్ కళాశాలలు వంటివి ఏర్పాటయ్యాయని గుర్తు చేశారు. గతంలో పంజాబ్, హర్యాన కలిసి ఉండగా, కాంగ్రెస్ పార్టీనే రెండు రాష్ట్రాలుగా ఏర్పాటు చేసిందని.. ప్రస్తుతం ఆ రెండు రాష్ట్రాల జనాభా దాదాపు 5కోట్లకు పైగా ఉందన్నా రు. కాగా అక్కడ 46జిల్లాలు కొనసాగుతున్నాయని తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. అ త్యంత ప్రతిభావంతుడైన ప్రవీణ్‌కుమార్‌ను ఓటర్లు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. పోడు, కౌలు రైతులకు నాటి సీఎం కేసీఆర్ 4.50 లక్షల ఎకరాల భూములకు పట్టాలు ఇచ్చారని.. వారికి ఇప్పటి వరకు రైతుబంధు ఎందుకు ఇవ్వలేదో సర్కారు సమాధానం చెప్పాలన్నారు. కొత్త జిల్లాల వ్యవస్థను తొలగిస్తామని వస్తున్న వార్తలపై మంత్రి జూపల్లి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. కొత్త జిల్లాల తొలగింపునకు కమిటీ వేస్తున్నారని కొంతకాలంగా వస్తున్న ప్రచారానికి ప్రభుత్వ బాధ్యులు ఎందుకు ఖండించడం లేదన్నారు. మౌనంగా ఉండడం చూస్తుంటే సర్కారు కొత్త జిల్లాలను ఎత్తివేసే ఎత్తుగడలో ఉన్నట్లుగానే ప్రజలు భావించాల్సి వస్తుందన్నారు. నాడు చిన్నారెడ్డి సైతం జిల్లాల ఏర్పాటు కోసం ఆందోళన చేపట్టారని గుర్తు చేశారు. ఈ విషయంపై రాష్ట్ర పదవిలో ఉన్న చిన్నారెడ్డి, మంత్రి జూపల్లి జవాబివ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, పెద్దమందడి జడ్పీటీసీ రఘుపతిరెడ్డి, నాయకులు లక్ష్మారెడ్డి, మన్యంరెడ్డి, నందిమళ్ల అశోక్ ఉన్నారు.

వలసలు, కరువు పరార్..

ఒకప్పుడు మహబూబ్‌నగర్ పేరు వింటేనే వలసలకు, కరువుకు ప్రసిద్ధి. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి పాలకులు ఈ జిల్లాపై తీవ్ర వివక్ష చూపించారు. ప్రాజెక్టుల పేరుతో ఇక్కడి సంపదలు దండుకొని పదేండ్లు వైఎస్ హయాంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి కూడా ఒక ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేకపోయింది. తెలంగాణ ఆవిర్భావమయ్యాక ఉమ్మడి జిల్లాను కేసీఆర్ ప్రభుత్వం ఐదు జిల్లాలుగా విభజించి వలసలు, కరువుకు కేరాఫ్‌గా మారిన పాలమూరు జిల్లాను విముక్తి చేశారు. పదేళ్ల హయాంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు సుసాధ్యం అనుకొని పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని చేపట్టి ఇక్కడి చరిత్రను తిరగరాశారు. జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు అభివృద్ధిలో పోటీపడుతూ సాగు, తాగునీరు, రహదారులు, పరిపాలనా పరమైన భవనాలు, విద్యా, వైద్య, పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దారు. ఉమ్మడి రాష్ట్రంలో నాలుగు, ఐదు లక్షలు కూడా సాగుకాని భూములు పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్‌గా మార్చడంతో పాటు కొత్తవి నిర్మించడంతో ఏకంగా 18 లక్షల ఎకరాల వరకు సాగు విస్తీర్ణం పెరిగింది. దీంతో జిల్లా కేంద్రాలు, మారుమూల పల్లెలు వేగంగా అభివృద్ధి చెందాయి. రైతులు, వ్యవసాయ కార్మికులు, అసంఘటిత రంగంలోని కార్మికులకు ప్రభుత్వ సంక్షేమాలను అందించి ఆసరా ఇచ్చింది. దీంతో వలసలు తగ్గి ఇక్కడికి రివర్స్ వలసలు వచ్చే రోజులు వచ్చాయి. పాలమూరు ఐటీ పార్కు, వనపర్తి, నాగర్‌కర్నూల్, గద్వాల జిల్లాలో కొత్త కలెక్టరేట్లు, ఎస్పీ భవనాలతోపాటు మెడికల్ కళాశాలలు నిర్మించి స్వరూపాన్ని మార్చేశారు. నారాయణపేట జిల్లాలో కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయ భవనంతోపాటు మెడికల్ కాలేజీ నిర్మాణం కొనసాగుతున్నది. పరిపాలనా పరంగా ప్రజలకు కొత్త జిల్లాలు చేరువయ్యాయి. ఒక్క గంటలోనే ఆయా జిల్లా కేంద్రాలకు చేరుకొని పనులు ముగించుకొని తిరిగి సొంతూళ్లకు వెళ్లే వెసులుబాటు కలిగింది. అయితే కాంగ్రెస్ సర్కారు ప్రజల నెత్తిమీద మరో పిడుగు పడేలా చేసింది. జిల్లాలను కుదించి మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాలను ఉంచాలన్న ప్రతిపాదనలను తెరమీదకు తీసుకురాగా.. దీన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

కొత్త జిల్లాలతో మారిన ముఖచిత్రం

నాడు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని మారుమూల మండలాల నుంచి జిల్లా కేంద్రానికి ప్రజలు రావాలంటే ఎన్నో ఇబ్బందులు, వ్యయ ప్రయాసాలకోర్చి వచ్చేవారు. కానీ కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో వచ్చాక 2016లో కొత్త జిల్లాలను ఏర్పాటు చేసింది. పరిపాలనాపరమైన ఇబ్బందులను తొలగించేందుకు, ప్రజలకు మరింత చేరువలో ఉన్నతాధికారులు ఉండాలని లక్ష్యంతో ఉమ్మడి జిల్లాను మూడు జిల్లాలుగా విభజించింది. ఆ తర్వాత జోగులాంబ గద్వాల జిల్లా ఏర్పాటు చేయాలని డిమాండ్ తెరమీదకు రాగా.. అక్కడి ప్రజల అభీష్టం మేరకు నాటి సీఎం కేసీఆర్ జిల్లాగా ఏర్పాటు చేశారు. అయితే కర్ణాటక సరిహద్దుగా ఉన్న నారాయణపేట ప్రాంతం కూడా జిల్లాగా చేయాలని డిమాండ్లు వెల్లువెత్తాయి. ఈ తరుణంలో 2018 అసెంబ్లీ ఎన్నికల్లో నారాయణపేటకు ప్రచారానికి వచ్చిన కేసీఆర్ ఇక్కడి ప్రజల ఆకాంక్ష మేరకు మళ్లీ అధికారంలోకి వస్తే జిల్లా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. రెండోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే 2019 ఫిబ్రవరిలో నారాయణపేటను జిల్లాగా ప్రకటించారు. దీంతో ఉమ్మడి పాలమూరు ఐదు జిల్లాలుగా రూపాంతరం చెందింది.

ఇది అనాలోచిత నిర్ణయం

బూటకపు వాగ్దానాలు చేసి అమలుకు సాధ్యం కాని హామీలు గుప్పించి కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చింది. ఇదే జిల్లాకు చెందిన వ్యక్తి సీఎం అయ్యారు. ఈ జిల్లాను ఎలా బాగు చేయాలి .. అనే అంశాన్ని పక్కనబెట్టి.. కేసీఆర్ ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను రూపుమాపే ప్రయత్నం చేయాలని చూస్తోంది. ఉమ్మడి జిల్లాను విభజించి ఐదు జిల్లాలు ఏర్పాటు చేసి అభివృద్ధిలో పోటీ పడుతుంటే.. ప్రభుత్వం మాత్రం జిల్లాలను కుదించి మళ్లీ పాత రోజులు తీసుకొచ్చి అన్యాయం చేసేందుకు కుట్ర చేస్తున్నది. ఈ నిర్ణయాన్ని ప్రజలు హర్షించరు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరగబడడం ఖాయం.

- చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, మక్తల్ మాజీ ఎమ్మెల్యే

రైతును రాజును చేసింది బీఆర్ఎస్సే..

- సమస్యలపై పార్లమెంట్‌లో గళమెత్తుతా..
- బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్‌పీ
- హామీలను తుంగలోకే : గువ్వల బాలరాజు

అమ్రాబాద్, మే 3 : ఉమ్మడి పాలమూరు అభివృద్ధి కోసం పార్లమెంట్‌లో గళ మెత్తుతానని బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం అమ్రాబాద్‌లో బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు. కోట్లాది ప్రజల ఆకాంక్ష అయిన తెలంగాణను కొట్లాడి తీసుకొచ్చిన కేసీఆర్.. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. రైతును రాజుగా చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. నాలుగు నెలల కాంగ్రెస్ పరిపాలనలో ప్రజలకు కష్టాలు మొదలయ్యాయని విమర్శించారు. రైతుబంధు, రుణమాఫీలతో రాజుగా బతికిన రైతులు.. నేడు రోడ్ల మీదుకు వచ్చారని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీలు కలిసి తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకుంటున్నారని విమర్శించారు. మతం, దేవుళ్ల పేరుతో బీజేపీ ప్రజల్లో విభేదాలు సృష్టిస్తున్నదన్నారు. ఎంపీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఉమ్మడి పాలమూరు అభివృద్ధి కోసం పార్లమెంట్‌లో పోరాడుతానన్నారు. అనంతరం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గువ్వల మా ట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేస్తున్నదన్నారు. అలాంటి వారికి బుద్ధి చెప్పాలంటే రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ఈ ప్రాంత ప్రజలకు ఏ కష్టమొచ్చినా తోడుగా ఉంటు న్నానన్నారు. ఈ ప్రాంతంలో చదువుకున్న వ్యక్తిగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను అందరం కలిసి గెలిపించుకోవాలని సూచించారు. సమావేశంలో అచ్చంపేట ఎన్నికల ఇన్‌చార్జి నవీన్‌కుమార్‌రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ అభిలాష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, నాయకులు చెన్నకేశవులు, రాంబాబు, వెంకటేశ్, రాంచందర్, శంకర్, మల్లేశ్, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, సమావేశానికి హాజరై ప్రజలు

జిల్లాల జోలికొస్తే మరో ఉద్యమం

బీఆర్ఎస్ పేట జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి

నారాయణపేట, మే 3 : కేసీఆర్ ప్రభుత్వం ప్రజల అభీష్టం మేరకు, పరిపాలనా సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన జిల్లాలు ఏర్పాటు చేసిందని, వీటిని కుదించాలని చూస్తే మరో ఉద్యమం తప్పదని బీఆర్ఎస్ పేట జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి హెచ్చరించారు. నారాయణపేట జిల్లా కొనసాగింపుపై సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 33 జిల్లాలను 17 జిల్లాలకు కుదిస్తుందని మీడియాలో వస్తున్న వార్తలతో పేట జిల్లాను కొనసాగిస్తారా..? లేక తొలగిస్తారా..? అన్న మీ మాంస ప్రజల్లో నెలకొన్నదన్నారు. నాటి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పేటను జిల్లాగా ఏర్పాటు చేయించి ప్రగతిలో పరుగులు పెట్టించామని తెలిపారు. జిల్లా ఏర్పడ్డాకే ఇక్కడికి ఎన్నో పెట్టుబడులు వచ్చాయని, భూములు కొనుగోలు చేయడం తో ధరలు పెరిగాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో జిల్లాను తొలగించాలని చూస్తే భంగపాటు తప్పదని హెచ్చరించారు. ప్రజల పక్షాన ఆందోళనలు చేస్తామన్నారు. కోయిల్‌కొండలో ఇసుక మాఫి యా, ధన్వాడ మండలం పెద్దచెరువులో ఒండ్రుమట్టి మాఫియా చెలరేగిపోతున్నా పోలీసులు, రెవెన్యూ అధికారులు మౌన